

తాండూరు: జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మున్సిపల్ పాలక వర్గం



పరిగి: పరిగిలోని తమ నివాసంలో జెండావిష్కరణలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగిలోని తమ నివాసంలో జెండాను ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

వికారాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్..

ఘనంగా గణతంత్ర వేడుకలు

• ఊరూరా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా • పాల్గొన్న ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు అధికారులు

న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ: భారత రాజ్యాంగం అమలులోకి వచ్చినరోజును పురస్కరించుకొని ఆదివారం జిల్లా వ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. తాండూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన సామూహిక రిపబ్లిక్ డే వేడుకల్లో సబ్‌కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం విద్యార్థులచే గౌరవవందనం స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు కన్న కలలు నిజం చేయడానికి మనం కంకణ బద్ధులం కావాలన్నారు. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. విద్యా, వైద్యంలో ఎవరికి ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో రాజకీయపార్టీల నేతలు, ప్రభుత్వ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.తాండూరు పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీశైల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తండ్రి విఠల్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ రాజూగౌడ్‌తో పాటు బీఆర్ఎస్ ముఖ్య నేతలు, కౌన్సిలర్లు జాతీయ పతాకం ఎగరవేసి సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా శ్రీశైల్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో పట్టణం, గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధిని తెలిపారు. అందుకు సంహకరించిన ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అందుకు బీఆర్ఎస్ నేతలు కలిసికట్టుగా ఉండాలని సూచించారు. తాము 24 గంటలకు తాండూరు ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను మెడలువంచి అమలు చేసే బాధ్యత మనపై ఉన్నదన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ నేతలు చేస్తున్న అవినీతి, అక్రమాలను బయటపెట్టాలన్నారు. ప్రజలకు సమస్యలు తలెత్తకుండా బీఆర్ఎస్ అండగా నిలుస్తుందన్నారు. రేవంత్‌రెడ్డి సర్కార్‌ను గద్దె దింపేందుకు బీఆర్ఎస్ నేతలు సైనికుల్లా పనిచేయాలన్నారు. త్వరలో బీఆర్ఎస్ ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వెల్లడించారు. పరిగి కోర్టు వద్ద జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప, పట్టణంలోని తమ నివాసంలో ఎమ్మెల్యే టి.రాంమోహన్‌రెడ్డి, తమ నివాసంలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి, డీఎస్పీ కార్యాలయంపై డీఎస్పీ శ్రీనివాస్, మార్కెట్ కార్యాలయం వద్ద మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఆనంద్‌రావు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో కరీం, పీఏసీఎస్ కార్యాలయం వద్ద చైర్మన్ కొప్పుల శ్యాంసుందర్‌రెడ్డి, మున్సిపల్ కార్యాలయం వద్ద కమీషనర్ వెంకటయ్య, వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. పట్టణంలోని మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే టి.రాంమోహన్‌రెడ్డి వివిధ పాఠశాలల విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మాజీ సర్పంచ్ సిద్దాంతి పార్థసారథి, మాజీ ఎంపీపీ కరణం అరవిందరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎ.సురేందర్, మాజీ జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మీర్ మహమూద్‌అలీ, వివిధ పార్టీల నాయకులు ఎస్పీ బాబయ్య, లాల్‌కృష్ణ ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

కొడంగల్ మున్సిపల్ కార్యాలయంలో ..

తాండూరు: బీఆర్ఎస్ కార్యాలయంలో ..

వికారాబాద్: జిల్లా కోర్టు ఆవరణలో ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్‌రెడ్డి ..

తాండూరు: త్రివర్ణ పతాకం ఎగరవేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శ్రీశైల్‌రెడ్డి

కొడంగల్ : కడా కార్యాలయంలో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి

ధారూరు ఎంపీడీవో కార్యాలయంలో..

కులకచర్ల : వికారాబాద్ కలెక్టరేట్‌లో జరిగిన సాంస్కృతిక ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన బండవెల్కిచర్ల బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు ప్రథమ బహుమతిని అందజేస్తున్న కలెక్టర్, ఎస్పీ

పరిగి మున్సిపల్ కార్యాలయంలో ..

నవాబుపేట: అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నేతలు

వికారాబాద్ మున్సిపల్‌కు రూ.119.81కోట్ల అత్యధిక నిధులు

వికారాబాద్, జనవరి 26 : రాజకీయాలకు రాక ముందు గృహిణిగా ఉన్నా తనకు ఈ ఐదు సంవత్సరాల్లో రాజకీయ అనుభవం పెరిగిందని మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల తెలిపారు. ఆదివారం వికారాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో కౌన్సిలర్‌గా ఎన్నికై మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎదగడం సంతోషంగా ఉందన్నారు. 2020లో చైర్‌పర్సన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టి విజయవంతంగా ముగించానన్నారు. వికారాబాద్ మున్సిపల్‌కు రూ.119.81కోట్ల అత్యధికంగా నిధులు రావడం ఇదే మొదటి సారి అని సంతోషం వ్యక్తం చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327009-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PUBLIC NOTICE

The General Public are here by inform that my client Sanya W/o. Ashfaq Amir baig Age: 33 yrs Occ: House wife R/o. Flat No. 301 Arien Apartment Somajiguda, Hyderabad, Telangana State has entered into an Agreement of Sale on Agriculture Land in Survey No. 4/AA/12 1.10 Acres situated at Marepally peddamul Mandal, Vikarabad District. Bounded my North: land of laxmi, South: Marepally Village Sevaru, East: Panadi, West: land of C.Laxmi from its lawful owners T.Bheemi Reddy S/o. late T.Narsi Reddy Age about 54 yrs H.No. 2-2-235 & Md Khaja Pasha S/o. Shafeeq Miya H.No: 1-55-2, Vikarabad District and paid Advance Amount cum Part Sale consideration.

Therefore any person have got any claim in respect of the above mention property has to inform within (7) Seven days from the date of this publication otherwise no objections will be entertained there after.

Dt: 26.01.25
Sd/- MOHAMMED PERVEZ
High Court Advocate
Hyderabad. Cell: 9848356353

పథకాల అమలుకు శ్రీకారం

తాండూరు రూరల్: చెన్‌గేష్‌పూర్‌లో ప్రొసీడింగ్స్ కాపీలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బుయ్యని

వికారాబాద్, జనవరి 26 : రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాలకు ఆదివారం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా వికా రాబాద్ మండలంలోని పెండ్లి మడుగు, ధారూరు మండ లంలోని అవుసుపల్లి, మోమిన్‌పేటలోని బాల్‌రెడ్డిగూడ, నవా బుపేటలో దాత్తపూర్, మర్పల్లిలోని గుండ్ల మర్పల్లి, బంట్వారం మండలంలోని నాగ్వారం, కోట్‌పల్లిలోని కంకణాపల్లి గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టు ఎంపిక చేశారు. ఇందులో కొత్త రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీ భరోసా, రైతు భరోసా పథకాలను ప్రారంభించారు. ఆయా మండలాల్లోని ఎంపీడీ వోలు, తహసీల్దార్లు, ఎంఈవోలు, ఏవోలు పాల్గొన్నారు.

తాండూరు రూరల్: సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసు కోవాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. తాండూరు మండలం, చెన్‌గేష్‌పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భోరోసా, రైతు భరోసా పత్రాలను లబ్ధిదారులకు అందచేశారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, నాయకులు ఉత్తమ్ చంద్, జన్నె నాగప్ప, మాజీ సర్పంచ్ శ్రీశైలంగౌడ్, రాజుగౌడ్, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

పెద్దేముల్: మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి నా లుగు పథకాలకు సంబంధించిన గుర్తింపు పత్రాలను లబ్ధి దారులకు అందజేశారు. గ్రామంలో రేషన్ కార్డులు 83, ఇందిరమ్మ ఇళ్లు 450, ఇందిరమ్మ ఆత్మీయ భరో సా 107, రైతు భరోసా 570 మంది లబ్ధిదారులు ఉన్నారు.

నవాబుపేట: మండల పరిధిలోని దాతాపూర్‌లో ఎమ్మెల్యే కాలె యాదయ్య, సంబంధిత అధికారులతో కలిసి లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇం దిరమ్మ ఇల్లు, రేషన్‌కార్డు పథకాలకు ఐదుగురు చొప్పున మొత్తం 20మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గీతాసింగ్, వైస్ చైర్మన్ బల్వంత్‌రెడ్డి, పీఏసీఎస్ రాంరెడ్డి, తహసీల్దార్ జయరాం, ఆర్ఐ రజితారాణి, ఎంపీడీవో అనురాధ, ఏపీవో లక్ష్మీదేవి ఉన్నారు.

బంట్వారం: మండల పరిధిలోని నాగ్వారంలో ఏర్పాటు చేసిన 'ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం'నికి మండల ప్రత్యేకాధికారి కరుణాకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఇం దిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు 108, ఇందిరమ్మ ఆత్మీయా భరోసా 30, రేషన్‌కార్డులు 50 మందికి పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాములు, తహసీల్దార్ విజయ్ కు మార్, ఎంపీవో నాగరాజ్, పీఏసీఎస్ వైజ్ చైర్మన్ సుధాకర్‌గౌడ్, మాజీ ఎంపీపీ ప్రభాకర్ నాయకులు పాల్గొన్నారు.

కోట్‌పల్లి: మండల పరిధిలోని కంకణాళపల్లి గ్రామంలో ప్రభుత్వ పథకాలను మండల ప్రత్యేకాధికారి అశోక్ ప్రారం భించారు. ఇందులో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు 159 మందికి, రేషన్ కార్డులు 36 మందికి, ఇందిరమ్మ ఆత్మీయా భరోసా 57 మందికి, అదే విధంగా రైతు భరోసా లబ్ధిదారులకు తీర్మాణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో డేనియల్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, తహసీల్దార్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట: లబ్ధిదారులకు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

రాత్రి వరకు పడిగాపులు

పత్రాల కోసం గంటల కొద్దీ ఎదురుచూసిన లబ్ధిదారులు



కులకచర్ల మండలం అనంతసాగర్‌లో లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు అందజేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి, జనవరి 26: ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం రోజు నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభిస్తున్నట్లు ఆర్భాటంగా ప్రకటించగా పరిగి నియోజకవర్గంలో పథకాల పత్రాలు అందుకునేందుకు లబ్ధిదారులు రాత్రి వరకు పడిగాపులు కాశారు. నాలుగు సంక్షేమ పథకాలను సీఎం రేవంత్‌రెడ్డి కోస్గి మండలం చంద్రవంచలో ప్రారంభించగా మధ్యాహ్నం నుంచే నియోజకవర్గంలో కార్యక్రమాలు ఉంటాయని అధికారులు ముందుగా ప్రకటించారు. కానీ లబ్ధిదారులు రాత్రి వరకు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి సంబంధిత గ్రామంలో లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం స్థానిక ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి చేతులమీదుగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్నట్లు ప్రకటించడంతో మధ్యాహ్నానికి ఆయా గ్రామాల లబ్ధిదారులు సభాస్థలికి చేరుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఎల్‌ఈడీల ద్వారా లబ్ధిదారులు వీక్షించే ఏర్పాట్లు చేయడంతో మధ్యాహ్నానికే లబ్ధిదారులందరు సభ నిర్వహించే స్థలానికి చేరుకున్నారు. కాగా పరిగి నియోజకవర్గంలోని దోమ మండలం శివారెడ్డిపల్లిలో మధ్యాహ్నం ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి చేతులమీదుగా సంక్షేమ పథకాల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం జరగగా, ఆదివారం సాయంత్రం 7 గంటల తర్వాత చౌడాపూర్ మండలం మక్త వెంకటాపూర్‌లో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కులకచర్ల మండలం అనంతసాగర్‌లో రాత్రి 8.30 గంటలకు కార్యక్రమం పూర్తవగా పరిగి మండలం సుల్తాన్‌పూర్‌లో రాత్రి 9.20 గంటల తర్వాత సంక్షేమ పథకాల మంజూరు పత్రాల పంపిణీ జరిగింది. పూడూరు మండలం ఎన్కెపల్లిలో రాత్రి 10 గంటల తర్వాత కార్యక్రమం నిర్వహించారు. దీంతో మధ్యాహ్నం నుంచి లబ్ధిదారులందరు సదరు గ్రామాల్లో ఎదురుచూస్తూ ఉండిపోయారు. గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏమిటని ఆయా గ్రామాల లబ్ధిదారులు వాపోతున్నారు. సమయం సరిపోనియెడల ఒక మండలంలో ఎమ్మెల్యే పాల్గొని, మిగతా మండలాల్లో అధికారులతో కార్యక్రమం చేపడితే ఇబ్బంది ఉండక పోయేదని పేర్కొంటున్నారు. అసలే చలికాలం, ఆపై రాత్రి వరకు నిరీక్షించాల్సి రావడం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరోవైపు శనివారం సాయంత్రం ఎంపిక చేసిన గ్రామాలు ఆదివారం ఉదయం వరకు మార్పు చేయడం విమర్శలకు తావిచ్చింది. మొదట పరిగి మండలం నస్కల్ గ్రామాన్ని ఎంపిక చేసి రాత్రి వరకు అధికారులు సర్వే నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయగా ఆదివారం ఉదయం సుల్తాన్‌పూర్ గ్రామంలో మంజూరు పత్రాల పంపిణీ చేపట్టాలని ఆదేశాలు రావడం అధికారులను నిశ్చేష్టులను చేసింది. మళ్లీ ఉరుకులు పరుగులు పెడుతూ సుల్తాన్‌పూర్‌కు వెళ్లిన అధికారులు సర్వే చేసి లబ్ధిదారుల ఎంపిక చేపట్టారు. పూడూరు మండలంలో మొదట మంచన్‌పల్లి గ్రామంలో సర్వే చేయగా తర్వాత ఎన్కెపల్లి గ్రామాన్ని, కులకచర్ల మండలంలో ముజాహిద్‌పూర్ గ్రామాన్ని ఎంపిక చేసి తర్వాత అనంతసాగర్‌ను ఎంపిక చేయడం వల్ల సంబంధిత శాఖల అధికారులు రెండు గ్రామాలలో సర్వే చేపట్టాల్సి వచ్చింది. అన్ని ముందుగానే నిర్ణయిస్తే బాగుంటుందని, ఈ మార్పు వల్ల తమకు ఇబ్బందులు ఎదురయ్యాయని అధికారులు పేర్కొంటున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు :ఎమ్మెల్యే

అర్హులందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేస్తున్నదని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చౌడాపూర్ మండలం మక్త వెంకటాపూర్, కులకచర్ల మండలం అనంతసాగర్, దోమ మండలం శివారెడ్డిపల్లి, పరిగి మండలం సుల్తాన్‌పూర్, పూడూరు మండలం ఎన్కెపల్లి గ్రామాలలో నాలుగు సంక్షేమ పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అర్హులను ఎంపిక చేసి సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. ప్రతి పేద వారికి ప్రభుత్వం లబ్ధి చేకూరుస్తుందని చెప్పారు. ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమాలలో ఆర్డీవో వాసుచంద్ర, డీఎస్ హనుమంతరావు, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు పరశురాంరెడ్డి, ఆంజనేయులు, తహసీల్దార్‌లు ఆనంద్‌రావు, మురళీధర్, పురుషోత్తం, భరత్‌కుమార్, ఎంపీడీవోలు రామకృష్ణనాయక్, కరీం, మహేశ్‌బాబు, పాండు, అధికారులు పాల్గొన్నారు.

ఏడు సీసీ కెమెరాలు చోరీ

పెద్దేముల్, జనవరి 26 : పెద్దేముల్ మండల పరిధిలోని నాగులపల్లి గ్రామంలో నిఘా నేత్రాలను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశా రు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం గత సంవత్సరం అక్టోబర్ 29వ తేదిన గ్రామస్థులంతా కలిసి 31 నిఘా నేత్రాలను ఎస్సీ నారాయణరెడ్డితో కలిసి ప్రారంభించారు. నిఘా నేత్రాలు ఏర్పాటు చేసుకుంటే గ్రా మంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జర గవని, దొంగతనాలకు తావుండదని, గ్రామస్థులంతా భావించారు. కానీ నిఘా నేత్రాలపైనే నిఘా పెట్టిన కేటుగాళ్లు ఏడు సీసీ కెమెరాలు ఎత్తుకెళ్లారు. దీంతో గ్రామస్థులంతా సోమవారం (నేడు)గ్రామ పంచాయతీ కార్యదర్శితో కలిసి పెద్దేముల్ పోలీస్‌లకు ఫిర్యాదు చేస్తున్నట్లు గ్రామస్థులు శేఖర్, నాగిరెడ్డి, టిఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పేర్కొన్నారు.

చెరువులో పడి బాలుడి మృతి

తాండూరు రూరల్, జనవరి 26: చెరువులో పడి ఓ బాలుడు మృతి చెందిన సంఘటన కరణ్‌కోట పోలీసు స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై విఠల్‌రెడ్డి కథనం ప్రకారం తాండూరు మండలం, ఎల్మకన్నె గ్రామానికి చెందన రమేశ్(12) అత్త, మామ, అమ్మమ్మతో కలసి బీరప్ప చెరువుకు కట్టేలు (వంట చెరుకు) కోసం వెళ్లారు. మృతుడు ఆటోలో కూ ర్చోని ఉన్నాడు. వంట చెరుకు కోసం వెళ్ళిన అత్త, మామ, అమ్మమ్మలు వచ్చి చూడగా ఆటోలో కని పించలేదు. చుట్టూ పక్కల వెతికారు. ఆచూకీ లభిం చలేదు. ఆదివారం చెరువులో రమేశ్ శవమై తేలాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

పరిగి మార్కెట్‌లో మంగళ వారం వేరుశనగ బీట్లు

పరిగి, జనవరి 26: పరిగి మార్కెట్‌యార్డులో ప్రతి మంగళవారం వేరుశనగ కొనుగోలుకు బీట్లు నిర్వ హించనున్నట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి విజయ్ కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి శుక్రవారం మార్కెట్‌యార్డులో వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలుకు బీట్లు నిర్వ హిండగా అధిక మొత్తంలో వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్‌కు వస్తున్నందున వేరు శనగ బీట్లు మంగళవారం నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు. రైతులు ఈ విష యాన్ని గమనించి వేరు శనగలు విక్రయానికి మంగళవారం పరిగి మార్కె ట్‌కు తీసుకు రావాలని ఆయన కోరారు.

తాండూర్ వద్ద గౌరవనీయ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్, తాండూర్, వికారాబాద్ జిల్లా గారి న్యాయస్థానంలో
O.S.No. 4/2020

వీరిమధ్య:
M/s షేఫ్ మైక్రో ఫిన్ లిమిటెడ్, నాచారం, హైదరాబాద్ వద్ద ...వాది
మరియు
బాలప్ప & ఇతరులు ...ప్రతివాదులు
దగ్గర తెలిపినవారికి,

1. కె.సులోచన, భర్త: గోపాల్‌రెడ్డి, వయస్సు: సుమారు 49 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇం.నెం. 4-3-34/12ఎ, వాల్మీకి నగర్, తాండూర్, వికారాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-501 141. **(ప్రతివాది నెం. 2)**
2. కేశవతి, భర్త: బాల్‌రెడ్డి, వయస్సు: సుమారు 49 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇం.నెం. 4-3-34/12ఎ, వాల్మీకి నగర్, తాండూర్, వికారాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-501 141. **(ప్రతివాది నెం. 3)**
3. లక్ష్మి, భర్త: కామ్‌రాజ్ గౌడ్, వయస్సు: సుమారు 41 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇం.నెం. 1-7-174, ఇందిరా నగర్, తాండూర్, వికారాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-501 141. **(ప్రతివాది నెం. 5)**

1. పైన తెలిపిన సదరు వాది వికారాబాద్ జిల్లా, తాండూర్ మున్సిపాలిటి, మల్‌రెడ్డిపల్లిలోని సర్వేనెం. 100/ఎలో గల 1-3-103/ఎ, విస్తీర్ణం 256 చ.గజాలు మరియు ఇం.నెం. 1-3-5/9తో షాట్ నెం. 29ని సంబంధించి స్థాపీనత రాబట్టుకొనుట కొరకు మరియు మాండేటరి ఇంజంక్షన్ కొరకు మీ అందరిపై మరియు ఇతర ప్రతివాదులు 1, 4 మరియు 6 లపై దావా దాఖలు చేశారు.
2. పైన తెలిపిన సదరు దావా మీ హాజరు నిమిత్తం 07-02-2025కు వాయిదా వేయబడినది.

అందువల్ల, మీరు సదరు గౌరవనీయ న్యాయస్థానం సమక్షంలో పై సదరు తేదీన స్వయంగా లేదా అడ్వకేట్ ద్వారా హాజరు కావలసిందిగా తెలియజేయడమైనది, లేనిచో సదరు విషయం చట్టప్రకారం నిర్ణయించబడును.

న్యాయస్థాన ఉత్తర్వు ద్వారా
సం/- ఎన్.రవీందర్ రెడ్డి, అడ్వకేట్
నివాసం: 3-1-76, కొడంగల్ రోడ్, తాండూర్,
వికారాబాద్ జిల్లా-501 141, సెల్ నెం. 9440063659, 9866265026.